# యెహెజ్కేలు 4వ అధ్యాయము

నరపుత్రుడా, పెంకు ఒకటి తీసికొనివచ్చి నీ ముందర ఉంచుకొని యెరూషలేము పట్టణపు రూపమును
దాని మీద వ్రాయుము. 2 మరియు అది ముట్టడి వేయబడినట్లును దానియెదుట బురుజులను కట్టినట్లును
దిబ్బవేసినట్లును దాని చుట్టునున్న ప్రాకారములను కూలగొట్టు యంత్రములున్నట్లును నీవు వ్రాయుము. 3 మరియు
ఇనుపరేకొకటి తెచ్చి, నీకును పట్టణమునకును మధ్య ఇనుప గోడగా దానిని నిలువబెట్టి, నీ ముఖదృష్టిని పట్టణము
మీద ఉంచుకొనుము; పట్టణము ముట్టడి వేయబడినట్లుగా ఉండును, నీవు దానిని ముట్టడి వేయువాడవుగా
ఉందువు; అది ఇశ్రాయే లీయులకు సూచనగా ఉండును. 4 మరియు నీ యెడమ ప్రక్కను పండుకొనియుండి
ఇశ్రాయేలువారి దోషమును దానిమీద మోపవలెను; ఎన్నిదినములు నీవు ఆ తట్టు పండుకొందువో అన్ని దినములు
నీవు వారి దోషమును భరింతువు. 5 ఇశ్రాయేలు వారి దోషమును నీవు భరించునట్లుగా వారు దోషము చేసిన
సంవత్సరముల లెక్క చొప్పున నీకు మూడువందల తొంబది దినములు నిర్ణయించి యున్నాను. 6 ఆ దినములు
గడచిన తరువాత కుడిప్రక్కను పండుకొని యుండి నలువది దినములు యూదావారి దోషమును భరింపవలెను,
సంవత్సర మొకటింటికి ఒక దినము చొప్పున నేను నిర్ణయించి యున్నాను. 7 ఈలాగు నీవుండగా యెరూషలేము
ముట్టడివేయబడినట్లు తేరిచూచుచు, చొక్కాయిని తీసివేసిన బాహువు చాపి దానినిగూర్చి ప్రకటింపవలెను. 8 పట్టణము
ముట్టడి వేయబడినట్లుండు దినములు నీవు రెండవ ప్రక్కను తిరుగక అదేపాటున ఉండునట్లు నిన్ను కట్లతో
బంధింతును. 9 మరియు నీవు గోధుమలును యవలును కాయధాన్యములును చోళ్లును సజ్జలును తెల్ల జిలకరను
తెచ్చుకొని, యొక పాత్రలో ఉంచి, నీవు ఆ ప్రక్కమీద పండుకొను దినముల లెక్కచొప్పున రొట్టెలు కాల్చుకొనవలెను,
మూడువందల తొంబది దినములు నీవు ఈలాగున భోజనము చేయుచు రావలెను; 10 నీవు తూనికె ప్రకారము,
అనగా దినమొకటింటికి ఇరువది తులముల యెత్తుచొప్పున భుజింపవలెను, వేళవేళకు తినవలెను, 11 నీళ్లు
కొలప్రకారము అరపడి చొప్పున ప్రతిదినము త్రాగవలెను, వేళవేళకు త్రాగవలెను; 12 యవల అప్పములు
చేసివారు చూచుచుండగా దానిని మనుష్య మలముతో కాల్చి భుజింపవలెను; 13 నేను వారిని తోలివేయు జనములలో
ఇశ్రాయేలీయులు ఈ ప్రకారము అపవిత్రమైన ఆహారమును భుజింతురని యెహోవా నాకు సెలవిచ్చెను. 14
అందుకు– అయ్యో, ప్రభువా, యెహోవా, నేనెన్నడును అపవిత్రత నొందినవాడను కానే, బాల్యమునుండి నేటివరకును
చచ్చినదానినైనను మృగములు చీల్చినదానినైనను నేను తిననివాడను కానే, నిషిద్ధమైన మాంసము నా నోట ఎన్నడును
పడలేదే అని నేననగా15 ఆయన –చూడుము, మనుష్య మలమునకు మారుగా నీకు గోమలము నేను
నిర్ణయించియున్నాను; దీనితో నీవు నీ భోజనము సిద్ధపరచుకొనుమని సెలవిచ్చి 16 – నరపుత్రుడా, ఇదిగో
యెరూషలేములో రొట్టెయను ఆధారమును నేను లేకుండ చేసినందున వారు తూనికె ప్రకారముగా బహు చింతతో
రొట్టె భుజింతురు, నీళ్లు కొలచొప్పున త్రాగుచు విస్మయమొందుదురు. 17 అన్నపానములు లేకపోయినందున వారు
శ్రమనొంది విభ్రాంతిపడి యొకని నొకడు చూచుచు తాము కలుగజేసికొనిన దోషమువలన నశించిపోవుదురు.

# Ezekiel 4

[1]Thou also, son of man, take thee a tile, and lay it before thee, and pourtray upon it the city, even Jerusalem:

[2]And lay siege against it, and build a fort against it, and cast a mount against it; set the camp also against it, and set battering rams against it round about.

[3]Moreover take thou unto thee an iron pan, and set it for a wall of iron between thee and the city: and set thy face against it, and it shall be besieged, and thou shalt lay siege against it. This shall be a sign to the house of Israel.

[4]Lie thou also upon thy left side, and lay the iniquity of the house of Israel upon it: according to the number of the days that thou shalt lie upon it thou shalt bear their iniquity.

[5]For I have laid upon thee the years of their iniquity, according to the number of the days, three hundred and ninety days: so shalt thou bear the iniquity of the house of Israel.

[6]And when thou hast accomplished them, lie again on thy right side, and thou shalt bear the iniquity of the house of Judah forty days: I have appointed thee each day for a year.

[7]Therefore thou shalt set thy face toward the siege of Jerusalem, and thine arm shall be uncovered, and thou shalt prophesy against it.

[8]And, behold, I will lay bands upon thee, and thou shalt not turn thee from one side to another, till thou hast ended the days of thy siege.

[9]Take thou also unto thee wheat, and barley, and beans, and lentiles, and millet, and fitches, and put them in one vessel, and make thee bread thereof, according to the number of the days that thou shalt lie upon thy side, three hundred and ninety days shalt thou eat thereof.

[10]And thy meat which thou shalt eat shall be by weight, twenty shekels a day: from time to time shalt thou eat it.

[11]Thou shalt drink also water by measure, the sixth part of an hin: from time to time shalt thou drink.

[12]And thou shalt eat it as barley cakes, and thou shalt bake it with dung that cometh out of man, in their sight.

[13]And the LORD said, Even thus shall the children of Israel eat their defiled bread among the Gentiles, whither I will drive them.

[14]Then said I, Ah Lord GOD! behold, my soul hath not been polluted: for from my youth up even till now have I not eaten of that which dieth of itself, or is torn in pieces; neither came there abominable flesh into my mouth.

15Then he said unto me, Lo, I have given thee cow's dung for man's dung, and thou shalt prepare thy
bread therewith.

16Moreover he said unto me, Son of man, behold, I will break the staff of bread in Jerusalem: and
they shall eat bread by weight, and with care; and they shall drink water by measure, and with
astonishment:

17That they may want bread and water, and be astonied one with another, and consume away for their
iniquity.